17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,23 జూలై 2024


# తైక్వాండో పోటీల్లో అంబాజీపేట క్రీడాకారుల ప్రతిభ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** తైక్వాండో పోటీల్లో అంబాజీపేట శ్రీనివాస్ తైక్వాండో క్లబ్ కు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా తైక్వాండో కార్యదర్శి, సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబర్చిన 27 మంది విద్యార్థులను అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో సోమవారం అభినందించారు. ఈ నెల21వ తేదీన కాకినాడ జిల్లా క్రీడా మైదనంలో 30వ ఇంటర్ తైక్వాండో చాంపియన్ షిప్ 2024 జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు త్రిమూర్తులు తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో కె.శాలిని, జి. లాహౌతీ తేజ, జీ.జే.లేఖన, ఎం.మౌనిక, ఎ.పవన్ తేజ గోల్డ్ మెడల్స్ను, ఎం. వినూత్న, ఆర్.సర్వం, ఎం.షన్ముఖసాయి, ఐ.డానిల్, వై.ఈషా, డి.గిరిజ, సీహెచ్.హర్షిత, సీహెచ్.దీపక్వాల్ సుధీర్ లు సిల్వర్ మెడల్స్ను, ఎం.హర్షదీపక్, కె.అధ్య, జె.షైని, జె.శామ్యూల్, ఆర్.జోష్ణ. ఎన్.కావ్య, ఈ. బంగారయ్య, ఈ. ఆంజనేయులు బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. క్యాడిట్ విభాగంలో పి.శరణ్య, కె.కె.సాయిదుర్గ, బి.హేమరితక్లు గోల్డ్ మెడల్సును, ఎం.ఎల్.డి. నూకేష్, జీ.పూజితదేవిలు బ్రౌన్ మెడల్సును కైవసం చేసుకున్నారన్నారు. మెడల్సును సాధించిన విద్యార్థులను హెచ్ఎం కడలి సాయిరామ్, పీడీ కె.ఆదిలక్ష్మి, సీనియర్ కోచ్ కె.సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ, నేషనల్ రిఫరీస్ పి.మణికంఠ, భార్గవి, ఎ.బి. చైతన్య, కె, వైష్ణవి, ఆదిత్య, డి.రాఘవేంద్రలు అభినందనలు తెలిపారు.

# అర్హత ఉన్న ప్రతీ అర్జీని పరిష్కరిస్తాం







**– జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**

**పిఠాపురం,మేజర్న్యూస్:** ప్రజాఫిర్యాదులపరిష్కారవ్యవస్థక ార్యక్రమంలో అందిన అర్హమైన ప్రతిఅర్జీని సత్వరం పరిష్కరిస్తామని జిల్లాకలెక్టర్ షాన్మోహన్సగిలి తెలిపారు. సోమవారంపిఠాపురం రథాలపేట అంబేద్కర్ కమ్యూనిటీహాల్లో నిర్వహించిన పిఠాపురంనియోజకవర్గ స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కారకార్యక్రమంలో జిల్లా కలెక్టర్షాన్మోహన్..అధికారులతోకలిసిహాజరై, ప్రజల నుంచివినతులు స్వీకరించారు. ఈఅర్జీలను ఆయాశాఖల అధికారులకుసూచిస్తూవాటి పైత్వరితగతినసమగ్రమైన, సంతృప్తికరమైనపరిష్కారాలు అందించాలని మండలం, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ప్రజలనుంచి మొత్తం-506అర్జీలుఅందంగా,వీటిలో ప్రధానంగారెవిన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు,భూరికార్డుల ఆన్లైన్,డ్రైన్, కాలువల్లో పూడికతొలగింపు,తదితరఅంశాలకుచెందినవిగా ఉన్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పిఠాపురంనియోజకవర్గంలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమాన్ని ప్రతిరెండువారాలకొకసారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజాఫిర్యాదులపరిష్కారవేదిక కార్యక్రమంలోఅందిన ప్రతిఅర్జీని సకాలంలో పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పరిష్కారాల ప్రగతిని ప్రతిశనివారం సమీక్షిస్తామన్నారు. అలాగేఅర్జీదారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వీకరించిన అర్జీలన్నిటినీ త్వరలో పరిష్కారిస్తామని, ఒకసారిఅర్జీ సమర్పించినవారు మరల మరల పరిష్కారం కార్యక్రమానికిరానవసరంలేదని తెలిపారు. ఆర్థికపరమైన అంశాలు ముడిపడిన అర్జీలపై నిధుల మంజూరు కోరి పరిష్కారిస్తామని, ప్రభుత్వం నుండి తగు ఆదేశాలు జారీ అయిన వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.

కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, జిల్లా ఉపాధిశిక్షణఅధికారిజి.శ్రీనివాసరావు,కాకినాడ, పెదాపురం డీఎల్డీవోలుపి.నారాయణమూర్తి, ప్రసాదరావు, పిఠాపురం, గొల్లప్రోలు కమిషనర్లు ఎన్.కనకరావు, టి.రవికుమార్, పిఠాపురం,గొల్లప్రోలుతహసీల్దార్లు కె.లక్ష్మి,ఎం.ఉదయభాస్కరరావు, వివిధశాఖల అధికారులు, పిఠాపురం నియోజవర్గ జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకూ నాణ్యమైన పరిష్కారం

**– కమిషనర్ జే వెంకటరావు హామీ**

**– కార్పొరేషన్లో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్ నిర్వహించారు. ప్రజలు ఫోన్ ద్వారా తెలియజేసిన పలు సమస్యలను కమిషనర్ స్వీకరించారు. ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించి 11 మంది తమ సమస్యలను వివరించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ నిర్వహించారు. నేరుగా నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చి కమిషనర్ కు ఐదుగురు తమ సమస్యలను విన్నవించారు. ప్రధానంగా కల్పనా సెంటర్లో జరిగిన రహదారి ప్రమాదం నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, వీధిలైట్లు వెలిగించాలని, పశువులు, శునకాల సమస్య ను అరికట్టాలని, టిడ్కో గృహాల కోసం చెల్లించిన సొమ్ము వెనక్కు ఇవ్వాలని కోరుతూ ప్రజలు వినతులు అందజేశారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. అలాగే కారుణ్య నియామకాలకు సంబంధించి మరికొంత మంది వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్యను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారం అయ్యాక వాటి వివరాలను ఫిర్యాదుదార్లకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ పి.సత్య కుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ హరిదాస్, ఏసీపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, ఈఈ మాధవి, పలువురు డిఈ లు, ఏఈలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## వరద సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**– ప్రత్యేక అధికారి**



**అల్లవరం,మేజర్న్యూస్ :** మండల ప్రత్యేక అధికారి డా.కర్నీడి మూర్తి సోమవారం ఉదయం బోడస కుర్రుపల్లిపాలెంసందర్శించివరద పరిస్థితి సమీక్షించారు. పునరావాస కేంద్రం ఏర్పాటు, మెడికల్ క్యాంప్ వంటి అంశాలపై స్థానిక సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, స్థానిక ప్రజలతో చర్చించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో అందరు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరద సమయంలో అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓ లను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్,మండలస్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,విఆర్ఓలు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఘనంగా జాతీయ జెండా వేడుకలు





**కాకినాడ,మేజర్న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా 'జాతీయ జెండా వేడుకలు' నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ జాతీయ పతాక దినోత్సవం భారతదేశ పౌరులకు ఒక ముఖ్యమైన కార్యక్రమం ఎందుకంటే ఈ రోజు మన దేశం యొక్క పతాకాన్ని స్వీకరించడానికి మాత్రమే అంకితంచేయబడింది. మన జాతీయ జెండా దేశం యొక్క ఐక్యత, గౌరవం మరియు స్వేచ్ఛకు చిహ్నంగా ఉన్నందునఈరోజు భారతీయుల హృదయాల్లో ప్రత్యేక స్థానంలో ఉంటుందన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 1960లో భారతదేశం తన మొదటి అధికారిక జెండాను రూపొందించింది. జాతీయ జెండాను తొలిసారిగా 1906 ఆగష్టు 7వతేదీనకోల్కతాలోని పార్శీబేగన్ స్క్వేర్లో ఎగురవేశారు. 1931 సంవత్సరంలో జరిగిన కాంగ్రెస్ మహాసభ మూడు రంగుల జెండాను జాతీయ జెండాగా ఆమోదించారు. ఈసంసర్భంగా విద్యార్థులల్లో దేశభక్తి అలవరచ˘డానికి తమ కళాశాలలో 'ఏకత్వం మరియు భిన్నత్వం'అనేఅంశం మీద విద్యార్థినులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపకల్పన చేయగా 1923 లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతిమరియుఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అర్జీలపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలి

**– జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**





**కాకినాడ, మేజర్న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం- పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని సంతృప్తికరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. డీఆర్వో డా. డి.తిప్పే నాయక్, కూడా వీసీ కృష్ణ మూర్తి, డీపీవో కె భారతి సౌజన్య, సీపీవో పి.త్రినాధ్, గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవి.సత్యనారాయణ, అధికారులతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కొ గృహాలు, నివేసన స్థలాలు, భూ రికార్డుల ఆన్ లైన్, మురికి కాలువల్లో పూడిక తొలగింపు, తదితర అంశాలకు సంబంధించి 221 అర్జీలు అందాయి. కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీ పైన ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా వారోత్సవాలు ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయని, ఈ వారం రోజులు కూడా అధికారులందరూ చిత్తశుద్ధితో స్వచ్ఛతా వారోత్సవ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. క్లీన్ కాకినాడ జిల్లాగా ఉండాలని అన్ని గ్రామ పంచాయతీలు, అన్ని మున్సిపల్ వార్డుల్లో కూడా ఈ స్వచ్ఛత కార్యక్రమాలు విధిగా నిర్వహించి, ప్రతిరోజు నివేదికలు పంపించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సహాయక చర్యల కోసం పడవలు ఏర్పాటు చేయాలి

**– మూడే సతీష్ కుమార్ నాయక్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ముంపు మండలాల్లో గోదావరి నది ఉప్పొంగిపోతున్న నేపథ్యంలో వరదల సహాయక చర్యల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల మురుమూరు, నందిగామ, కృష్ణవరం, నెల్లిపాక, తోటపల్లి, చోడవరం, రాయినిపేట, గుండాల, పురుషోత్తపట్నం, ఎటపాక, చెన్నంపేట, కన్నాయ్గూడెం గ్రామాలలో పడవలు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ అధికారులను కోరారు. ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలకు ముందస్తు చర్యలుగా వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి నిత్యవసర వస్తువులతోపాటు వారికి అవసరమయ్యే క్యాండిల్స్ దుప్పట్లు, దోమల కోసం జట్కాయిల్స్ సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని, వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగంపై ఉంది కనుక సరైన సమయంలో వారికి అవసరమయ్యేవన్ని సమకూర్చి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆయన కోరారు.

## శభరి నది ఒడ్డు కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలి



చింతూరు,మేజర్న్యూస్ : శబరి ఒడ్డున ఉన్న కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ప్రాంతాలలో లాంచీలు, నాటు పడవలు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ యస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చింతూరు శబరి నది ఒడ్డున ఉన్న నివాసాలు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారి సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ వరద బాధితులకు బియ్యం, కందిపప్పు, కాయగూరలు, వంటనూనె అందజేయడం జరుగుతుందని తెలిపారు. శబరి గట్టున ఉన్న కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటుచేసి వేరే ఒక చోట ఇండ్లు ఏర్పాటు చేయాలని కొంతమంది మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే కలెక్టర్ స్పందించి సాధ్యమైనంత త్వరగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికల సమర్పించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. శబరి నది ఒడ్డున ఉన్న కుటుంబాలకు గతంలో వాటర్ ట్యాంకు ద్వారా త్రాగునీరు అందించేవారని,ప్రస్తుతము వాటర్ ట్యాంక్ మరమ్మతులు గురైందని కలెక్టర్ దృష్టికి రాగా వాటర్ ట్యాంక్ మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమ్మలగూడెం దగ్గర మధ్యప్రదేశ్ వెళ్లే రహదారిపైకి వరద నీరు రావడం పరిశీలించిన కలెక్టర్, ఆ రహదారిపై రాకపోకలు నిషేదించాలని ఆదేశించారు. అదేవిధంగా చట్టి సమీపంలోని భద్రాచలం వెళ్లే రహదారి రోడ్డుపైకి వరద నీరు ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆ రహదారిపై కూడా వాహనాలు రాకపోకలు బందు చేయాలని, ఆయా రహదారులకు ఇరువైపులా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ముందుగా ఏపీఆర్జేసీ కాలేజీలో వరద బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకు చేరుకున్న కలెక్టర్ బాధితులకు అందుతున్న సేవలపై భాదితుల వద్ద ఆరా తీసారు. కూనవరం మండలం చిన్నారుకుర్ బస్టాండ్ దగ్గర వరద బాధితులు తాత్కాలికంగా కట్టుకున్న గూడులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఒకే కుటుంబం నుండి వేరైన పిల్లల కుటుంబాలకు కూడా వరద రేషన్ బియ్యం అందజేయాలని కొంతమంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అర్హులందరికీ బియ్యం అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పునరవాస కేంద్రాలలో అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం ప్రతిరోజు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్గనోరే,రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.దినేష్ కుమార్,చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య, తాసిల్దార్లు నజీముల్లా, చలపతిరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీరేంద్ర కుమార్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన జనసైనికులు



**అంబాజీపేట,మేజర్న్యూస్ :** జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లి మధ్యవర్తి,ఏజెంటుమోసానికి గురైసౌదీఅరేబియాఎడారిలో చిక్కుకుని ఇబ్బందులకు గురవుతున్న సరెళ్ళ వీరేంద్రకుమార్ కుటుంబ సభ్యులకు జన సైనికులు మనోధైర్యం కల్పించారు. మండలంలోని ఇసుకపూడి మెరకపేటకు చెందిన వీరేంద్ర కుమార్ తల్లిదండ్రులు సరెళ్ళ సత్తిరాజు, మరియమ్మ, సోదరుడు రవికుమార్ లతో మాట్లాడి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. త్వరలోనే మీ కుమారుడు వీరేంద్ర కుమార్ క్షేమంగా ఇంటికి చేరుకుంటాడని, అంతవరకు ఆందోళన చెందవద్దని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోదరుడు గిడ్డి ఆనంద్ బాధితుడు వీరేంద్ర కుమార్ కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, కొర్లపాటి ఢిల్లీ,నేదునూరిపెద్దిరాజు, చిల్లె సురేష్ బాబు, తోట బుజ్జి, వంగా చిన్న, కొప్పినీడిసాయి సూర్య, యర్రంశెట్టి నాగేంద్ర, పళ్ళ దుర్గాజీ, స్థానిక సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావులు ఉన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కాకినాడ,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 39 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించివారిసమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.జె.వి.భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వి.కవితకు జెఎన్టీయుకె పిహెచ్డి

**కాకినాడ,మేజర్న్యూస్:** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.కవిత సిద్ధాంత వ్యాసం "రేలీ-బెనార్డ్ అండ్ మారంగోని కన్వెక్షన్ విత్ వేరియబుల్ విస్కాసిటీ" జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మ్యాథమెటిక్స్ విభాగంలోలభించినది. వి.కవితతనసిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణరాష్ట్రం హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ మ్యాథమెటిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఎం.చెన్న కృష్ణారెడ్డి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

సూర్య

తూర్పుగోదావరి

మంగళవారం, 23 జులై 2024

2

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం కాకినాడకు చెందిన దాసర పట్టాభిరామస్వామి, హిమ బిందు దంపతులు రూ.లక్ష; కంచుమర్తి రాజా కుటుంబ సభ్యులు రూ.10,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సూపరింటెంట్ శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం అందించారు.

## జలాశయాల్లో చేపల వేటతో ప్రమాదాలు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : తుఫాను కారణంగా గత వారంరోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో ఏజెన్సీ ప్రాంతంలోని జలాశయాల్లో వరదనీరు ప్రమాద స్థాయికి మించి చేరుకోవడంతో గేట్లు ఎత్తి వరదనీరు విడుదల చేయడం వల్ల సీతపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే చేపల వేటకు కాలువ వద్దకు వెడుతున్న స్థానిక యువత ప్రమాదాల బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితం రంపచోడవరం మండలం బి.వెలమలకోట గ్రామానికి చెందిన ఒక గిరిజనుడు సీతపల్లి వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో వాగులో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కాగా రంపచోడవరం మండలం ముసురుమిల్లి ప్రాజెక్ట్ వద్ద ఫ్లడ్ డ్యూటీ వేసిన తామరపల్లి గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు దిగువన గేట్ క్రింద చేపలు వేటకు వెళుతున్న కొందరితో మాట్లాడారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది కాబట్టి వరద నీటిలో ఎవరు చేపల వేటకు వెళ్ళొద్దు అని వంశీ సూచించడం జరిగింది.

# ప్రతి పౌరుడు బాధ్యత వహించి పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి









**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి పౌరుడు బాధ్యత వహించి పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఆరోగ్యదాయకమైన జీవితాన్ని గడపవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ పేర్కొన్నారు.

స్వచ్ఛత వారోత్సవాలను పుష్కరించుకుని డీఆర్వో తిప్పే నాయక్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, ఇతర అధికారులతో కలిసి సోమవారం కాకినాడ వివేకానంద పార్క్ నుంచిస్వచ్ఛత అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ వివేకానంద పార్కు నుంచి మొదలై సీబీఎం కూడలి, జిల్లా పరిషత్ జంక్షన్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ఈ ర్యాలీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రెడ్ క్రాస్, వివిధ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్.సీ.సీ విద్యార్థులు, మెప్మా, ఏఎన్ఎం ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై, ఒకటే మాట-పరిశుభ్రత బాట, ప్లాస్టిక్‌తో ఆట-ప్రాణానికి తూట; చెత్త వేసే చోటు కాదిది-నలుగురు నడిచే దారిది, పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం- అంటువ్యాధులను తరిమేద్దాం, పచ్చదనం-ప్రకృతి ధనం అంటూ నినాదాలతో కలెక్టరేట్ లోపలికి చేరుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను సేకరించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన స్వచ్ఛత వారోత్సవాల్లో సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలాచూసుకోవడంతోపాటుపచ్చదనాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.రాబోయే తరాలకు మంచి స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన కోరారు. వారం రోజులు పాటు నిర్వహించే ఈ స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూఒక్కోఅంశంపై వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలు అన్ని సక్రమంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కాకినాడ మున్సిపల్ కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కాకినాడ పట్టణాన్ని తీర్చినందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనలతో కాకినాడ పట్టణం పరిధిలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కళాశాల విద్యార్థుల భాగస్వామ్యంతో పెద్దఎత్తున స్వచ్ఛత అవగాహన ర్యాలీని నిర్వహించా మన్నారు. మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేకమైన వ్యాధులు భారినుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. స్వచ్ఛత అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియన్నారు. ఈ స్వచ్ఛత వారోత్సవాలను ప్రతి నెలా చివరి వారం నిర్వహించడం జరుగుతుందని, వ్యక్తిగత పరిశుభ్రతంలో పాటు మన చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రం చేయడ, రోడ్ల ప్రక్కన ఉన్న చెత్తను తొలిగించడం, తడి, పొడి చెత్తలను సేకరించడం, మంచి తాగునీరు, ఆహార నియమాలు పాటించడం వంటివి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలన్నిటిలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ పీ.సత్యకుమారి,ఎంహెచ్వో డా.డి.పృధ్వీచరణ్, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి కె.శివ కుమార్, పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బివి.తిరుపాణ్యం, మెప్మా సిబ్బంది, పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆదిత్య కళాశాల విద్యార్థులు, ఎన్.సీ.సీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితిని సమీక్షించిన అధికారులు





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండల పట్టణ పరిధిలో లోతట్టు ప్రాంతాలను సోమవారం రెవెన్యూ పోలీస్ అధికారులు పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ నేపథ్యంలో గడిచిన నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటితో గొల్లప్రోలు మండల, పట్టణ, పరిధిలో పలు లోతట్టు ప్రాంతాలకి క్రమేపి వరద నీరు చేరుకుంటుంది. దీంతో పాటు రెండు రోజుల్లో ఏలేరు రిజర్వాయర్ నుండి నుండి 10 వేల క్యూసెక్కుల అదనప జలాలను వదులుతున్నట్లు అధికారులు నుండి ఆదేశాలు జారీ కావడంతో స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు లోతట్టు ప్రాంతాలైన్ సూరంపేట, ఈబీసీ కాలనీ, అరుంధతి వేట, ఎస్సీ కాలనీ తదితర వాటిని పరిశీలించి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉదయ భాస్కర్, విఆర్వోలు, పోలీసులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్





**కరప, మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు బృందం సోమవారం కరపలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించింది. ఆకస్మికంగా వారు ఈ ఆలయానికి విచ్చేశారు. ఈ ఆలయంలో అమ్మవారికి సోమవారం శాకాంబరీ అలంకారం నిర్వహించారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ తోట సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సూపరిండెంట్ కే.నాగేశ్వరరావు, కాకినాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ ఆలయానికి విచ్చేసి శాఖంబరి అలంకారంలో ఉన్న పర్వత వర్ధిని దేవి ని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఈవో కె తిరుమల రవితేజ, పుట్టకొండ ఈఓ వడ్డాది సత్తిబాబు, అర్చకులు విపర్తి శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఆలయాన్ని సందర్శించి ఇక్కడ జరుగుతున్న పూజలు, అలంకారం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, గ్రీన్‌ఫీల్డ్ చైర్మన్ గ్రంధి నారాయణరావు, వీఆర్వోల సంఘం గౌరవాధ్యక్షుడు చాగంటి వెంకటరావు తదితరులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శాఖంబరి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన ఏపీఎన్జీవో ఉద్యోగ సంఘం నేతలు

- ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని వినతి
- బొకే ఇచ్చి అభినందనలు తెలిపిన అధ్యక్ష, కార్యదర్శులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్‌ని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ ఉద్యోగులపై పెట్టిన కేసులను కొట్టివెయ్యాలిఅని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహన రావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ తోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, ఉపాధ్యక్షులు పాలపర్తిమూర్తిబాబు,సంయుక్త కార్యదర్శి ఎన్.ఎం.కే.జి.ప్రసాద్, రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, మహిళ విభాగం చైర్ పర్సన్ బి.సుజాత, కాకినాడ యూనిట్ కార్యదర్శి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి(మహిళ) బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## ఆధార్ ప్రత్యేక శిబిరాలు

- 12 ప్రాంతాల్లో ఐదు రోజులపాటు (23-07-2024 నుంచి 27-07-2024) నిర్వహణ
- నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు వెల్లడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఐదు రోజులపాటు ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు 12 ప్రాంతాలలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు చెప్పారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, అప్డేట్ చేసుకోవడానికిమాత్రమే ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు ఆధార్ కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేయడంతోపాటు బయోమెట్రిక్ అప్డేట్ (ఫోటో-ఐరిష్-వేలిముద్ర), పేరు, పుట్టిన తేదీలలో మార్పులు, చిరునామాలో మార్పులు వంటి సేవలను అందిస్తారన్నారు. కాకినాడ సిటీ పరిధిలో కృష్ణ నగర్ 2ఎ , డైరీ ఫారం 11 ఏ, గోలీలపేట 14 ఏ, యానం రోడ్డు 15 ఏ, చిన్న మార్కెట్ 21 ఏ, యాళ్ల వారి వీధి 28 బి, జగన్నాయక్‌పూర్ 30ఏ, బ్యాంకుపేట 32ఏ,సుభాష్ రోడ్ 35ఏ, గాంధీనగర్ 38ఎ, యల్.బి. నగర్ 46బి,గైగోలుపాడు50బిసచివాలయాల పరిధిలోఈశిబిరాలు కొనసాగుతాయన్నారు.ఆయాసేవలకు సంబంధించి నిర్ణీత సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.

## ఎటిగట్లు పటిష్ట పనులను పరిశీలించిన ఆర్డీవో ఎస్. సుధాసాగర



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సుందరపల్లి మరియు కొరుమిల్లి బలహీనంగా ఉన్న ఎటిగట్లు వద్ద ఇసుక బస్తాలతో పటిష్ట పరుస్తున్న పనిని ఆర్డీఓ ఎస్.సుధా సాగర్, కె.గంగవరం తహసీల్దార్ పీరా రవీంద్రనాథ్, ఇరిగేషన్ సూపరింటెండెంట్ జి.శ్రీనివాసరావు, డివిజనల్ ఇంజనీర్ కె.సుబ్బారావు,అసిస్టెంట్ ఇంజనీర్ రెహమాన్ మరియు రెవెన్యూఅధికారులుపర్యవేక్షించారనిఅధికారులు తెలిపారు.

## అంబులెన్స్ అందుబాటులో లేక బైకుపై వృద్ధురాలి మృతదేహం

- ఏజెన్సీలో గిరిజనులు అవస్థలు






**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో అంబులెన్స్ లు అందుబాటులో లేక గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. కాగా సోమవారం అంబులెన్స్ అందుబాటులో లేక గిరిజనవృద్ధురాలి మృతదేహం మోటార్ బైక్ పై తీసుకెళ్లే సంఘటన హృదయ విదారకరం. మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ మిరియాల వీధికి చెందిన కుంజం అన్నపూర్ణ(60) అనారోగ్య బారినపడిజడంగి పి హెచ్ సిలో వైద్యం పొందుతూ సోమవారం మృతి చెందింది. తన కుమారుడు లారీ డ్రైవర్‌గా పని చేస్తూ బెంగుళూరులో ఉండడంవల్ల. అన్నపూర్ణను బంధువులు హాస్పటల్లో చేర్చడం జరిగింది. వైద్యం పొందుతూ ప్రాణాలు విడిచినఅన్నపూర్ణ మృతదేహాన్ని తమ ఇంటికి తరలించడానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వెహికల్స్ తీసుకెళ్లడానికి రాని పరిస్థితి. విషయం తెలుసుకున్న లారీ ఓనర్స్ యూనియన్ నాయకుడు గణజాల మల్లిఖార్జున్ అతని ద్విచక్ర వాహనం మీద కుంజం అన్నపూర్ణ మృతదేహాన్ని 5కిలోమీటర్లలో వున్న వారి స్వగ్రామం మిరియాలవీధి తరలించారు. ఈ మేరకు పీహెచ్సీ వైద్యులను వివరణ కోరగా అంబులెన్సులు రిపేర్ వచ్చి ఉన్నాయని అందువల్లే మృతదేహాన్ని తరలించడానికి అవకాశం లేకపోయిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వున్న అన్ని పీహెచ్ సిలలో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని, 24/7అంబులెన్సు సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనిదీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని రాజవొమ్మంగి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ జిల్లా కలెక్టర్ ను పత్రికా ముఖంగా కోరారు.

## ఎడతెరిపి లేని వాన, ఉగ్రస్థాయిలో నది ప్రవాహాలతో నరకం చూస్తున్న వరద బాధితులు



కూనవరం, మేజర్ న్యూస్: పోలవరం నిర్వాసితుల మండలం అయిన కూనవరంలో శబరి గోదావరి నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహించటంతో పల్ప ప్రాంతాలన్నీ నేత మునిగాయ. ఒకవైపు సామాగ్రిని పునరావాస కేంద్రాలకు తరలించాలని వాహనాలు ఏర్పాటు చేసుకుంటే ఎడతెరిపి లేని వర్షాలతో సామాగ్రి తడిసిపోవడం నిర్వాసితుల్ని కలవరపరుస్తున్నాయి రోడ్లన్నీ బురదమయం ఎక్కడ నిలబడాలన్న పొడి స్థలం లేక నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూనవరం గ్రామంలోని ఉదయ భాస్కర కాలనీ గేనెల బజార్ చేపల బజార్ వరదల్లో మునిగి తేలుతున్నాయి. ప్రతి సంవత్సరం వరదల సమయంలో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు నిర్వాసిత కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేక మంచినీరు వైద్యం అర్ధక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఉన్నతాధికారులు ఎప్పటికైనా వరద బాధితులను మైదాల ప్రాంతాలకు తరలించి వారికి పునరావాస కాలనీలో ఏర్పాటు చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరగా వచ్చేలా అధికారులు రాజకీయ నాయకులు కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉధృతంగా పరవళ్ళు తొక్కుతున్న వశిష్టా గోదావరి

- వరద ప్రవాహాన్ని పరిశీలించిన తాసిల్దార్, ఎంపీడీవో



**పెరవలి, మేజర్ న్యూస్ :** మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. జూలై 22వ తేదీ సోమవారం పెరవలి మండల తాసిల్దార్ డి సుధ ఎంపీడీవో కే హిమామహేశ్వరిలు గోదావరి వరద ఉధృతిని పెరవలి మండలం తీపర్రు గ్రామంలో పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి పంచాయతీ సిబ్బందికి తగు సూచనలు అందించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడటంతో దిగువ భాగమైన పెరవలి మండలంలో గోదావరి పరవళ్ళు తొక్కుతూ సముద్రం వైపు పరుగులు తీస్తుంది. గత రెండు మూడు రోజులుగా ఈ ఈ విధంగా గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ జూలై 22వ తేదీ సోమవారం ఏటిగట్ల వద్దకు చేరుకుంది గోదావరి ఉపనదులకు వరద పోటెత్తటంతో దాని ప్రభావంగా గోదావరికి భారీవరద ప్రవాహం వస్తుంది. ఇప్పటికే భద్రాచలంలో ధవలేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరికలు జారి చేయటంతో మండల వ్యాప్తంగా తీరప్రాంత గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేశామని తాసిల్దార్ డి సుధ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పెరవలి మండల తాసిల్దార్ ఆఫీస్ కు తెలియజేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. పెరవలి మండల అభివృద్ధి అధికారిని కే హిమామహేశ్వరి వరద పరిస్థితిని గమనించి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లటం త్రాగునీరుకి క్లోరినేషన్ చేయటం వంటి పలు సూచనలు చేస్తూ పంచాయతీ సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ధవలేశ్వరం వద్ద వరద ప్రవాహాన్ని తక్షణమే పంపించేందుకు బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేయడం మూలంగా వరద ప్రవాహం మరికొద్ది రోజులు ఇలాగే ఉంటుందని దానికి తగ్గ జాగ్రత్తలు రైతులు తీసుకోవాలని వారు కోరారు. లంక భూముల్లో పండించే తేలికపాటి పంటలు బొప్పాయి, మునగ వంటి పంటలు పశుగ్రాసం వరద నీటిలో మునిగినట్లు పలువురు లంక రైతులు వ్యవసాయదారులు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.

## పెద్దఆర్కూర్ సమస్యలను పరిష్కరించండి



కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ గ్రామపంచాయతీ లోని గోదావరి వరదకు ముంపుకు గురి అయిన పెద్ద ఆర్కూర్, రేపాక, భగవాన్ పురం క్రింది గుంపు గ్రామాలను సందర్శించిన పెద్ద ఆర్కూర్ సర్పంచ్ నాగమణి గత కొన్ని రోజులుగా భారీ వర్షాల కారణంగా రెండు రోజుల నుండి గోదావరి శబరి నదుల వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్న సందర్భంగా తన పంచాయతీలోని గ్రామ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని మరియు వరద ఉధృతికి ప్రజల నివాస ఇండ్లు ఏమైనా ముంపుకి గురి అయ్యాయా అని అక్కడ ప్రజలను కలిసి అడగగా మాకు రెండు రోజుల నుండి కరెంటు లేక చిమ్మ చీకట్లో ఉంటున్నామని కనీసం కిరోసిన్ కూడా ఇవ్వలేదు అని ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చినారు కనుక రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు మంచి నూనె, పాల ప్యాకెట్స్, కిరోసిన్ టార్పాలిన్ ఇవ్వాలని సర్పంచ్ అన్నారు మండలంలోని వరద పరిస్థితిపై గత అనుభవాలు దృష్టిపెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన కూడా, ప్రతి సంవత్సరం వరదలకు ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ముందస్తు చర్యలు తీసుకుంటామని పేరుతో సమావేశాలు గ్రామ సభలు పెట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప, గిరిజన ప్రాంత ప్రజలకు ఒరిగినది ఏమీ లేదని ఆమె అన్నారు ప్రతి గోదావరి వరదలకి గిరిజన ప్రజలు తన ఇల్లు వరదకు ముంపులు గురై తీవ్ర ఇబ్బంది పడుతూ వేల కుటుంబాలు కనీసం టార్పాలిన్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ప్రభుత్వం మీనమేషాలు లెక్కేస్తున్నారని ఆమె అన్నారు. వరద బాధితులను ఆదుకుంటామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వరద సహాయక చర్యల్లో ఉత్తి మాటలు తప్ప సహాయం చేయడంలో విఫలమయ్యారని ఆమె అన్నారు. గిరిజన గ్రామాలలోని రెండు రోజుల నుంచి కరెంటు లేక ప్రజలు చిమ్మ చీకట్లో ఉంటున్నారని కానీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు అని ఆమె అన్నారు. కనుక అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు వరదచాయక చర్యలు కావలసిన ఏర్పాట్లు అన్నీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమ్మాజీ స్థానిక సిపిఎం నాయకులు ఎక్స్ ఎంపీటీసీ పాయం సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా వుండాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** గోదావరికి వరద ఉధృతంగా వస్తున్నందున అప్రమత్తంగా వుండాలి అని తహశీల్దార్ వెంకట రామయ్య చౌదరి, ఎస్సై శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండల పరిధిలో ముంపునకు గురయ్యే బొబ్బరలంక, వాడపల్లి గ్రామాల్లో పర్యటించారు. సోమవారం రాత్రి ధవళేశ్వరం వద్ద 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తున్నందున పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని అన్నారు. గ్రామ వీఆర్వోలను నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలని ఆదేశించారు. విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చెక్ పవర్ రద్దు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా 15వ ఆర్థిక సంఘ నిధులను రూ.6.54 లక్షలను డ్రా చేసిన పుల్లేటికుర్రు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు చెక్ పవర్‌ను మూడు నెలల పాటు రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తి అదనపు బాధ్యత గ్రామ పంచాయతీ అధికారి నుండి లిఖిత పూర్వక ఉత్తర్వులు అందినట్లు పంచాయతీ కార్యదర్శి వి.వి.రమణ సోమవారం తెలిపారు. 15వ ఆర్థిక సంఘ నిధులు ప్రక్రియ నిబంధనల ప్రకారం ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ ద్వారా పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎంఎస్) అకౌంటు నుండి నేరుగా లబ్దిదారుని అకౌంటుకు చెల్లింపులు చేయాల్సి ఉంటుందని కార్యదర్శి రమణ తెలిపారు. ఇందుకు విరుద్ధంగా సర్పంచ్ రూ.6.54లక్షల మొత్తాన్ని చెక్కు ద్వారా చెల్లించడంతోపాటు బ్యాంకు నుండి చెక్కుల ద్వారా పైన పేర్కొన్న మొత్తాన్ని కూడా డ్రా చేశారని ఉత్తర్వులులో పేర్కొన్నారన్నారు. ఈ విషయమై సర్పంచ్ బాలరాజుకు షోకాజ్ నోటీసు ఉన్నతాధికారులు జారీ చేశారని దీనిపై సర్పంచ్ ఇచ్చిన సంజాయిషీ సహేతుంగాను, సమంజసంగాను లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేసి ఖర్చు చేసినట్లు నిర్ధారణ అయిందని ఉత్తర్వులో పేర్కొన్నారు. దీనిపై సర్పంచ్ బాలరాజు చెక్ పవర్ ను మూడు నెలల పాటు నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని కార్యదర్శి తెలిపారు. కాగా 15వ ఆర్థిక సంఘ నిధులు డ్రా చేసే అధికారాన్ని విస్తరణాధికారికి ధ్రువీకరిస్తూ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ మేరకు కొత్తపేట ఉప ఖజానాధికారికి, ఈఓపీఆర్డీ సంతకంతో జారీ చేయబడే చెక్కులను మాత్రమే ఆధరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ధవళేశ్వరం అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందని రాజమహేంద్రవరం రూరల్ మండల (ప్రత్యేక అధికారి) జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి కే ఎన్. జ్యోతి పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం ధవళేశ్వరం అంగన్వాడీ కేందాన్ని ఎంపిడివో డి. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కే. ఎన్ జ్యోతి వివరాలు తెలియా చేస్తూ, అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ లకు, చిన్నారులకు తాగేందుకు వేడి మంచినీళ్లు ఇవ్వడం, వేడిగా ఉన్న ఆహారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారన్నారు. అందులో భాగంగా కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో పారిశుధ్య నిర్వహణా, ఆహారం అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి, అక్కడ పిల్లలకి అందచేస్తున్న ఆహారాన్ని రుచి చూడడం జరిగింది.

# అధిక వర్షాలు వరదల పరిస్థితిపై కన్వర్జెన్సీ మీటింగ్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులకు జూలై 22 వతేదీ సోమవారం పెరవలి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి ఎం. సునీల్ వినయ్ ఆధ్వర్యంలో అధిక వర్షాలు వరదలపై – కన్వెర్జెన్సీ మీటింగ్ జరిగినది. సదరు కన్వర్జెన్సీ మీటింగ్కు ఎంపీపీ కార్చెర్ల సీతా రామప్రసాద్, ఎంపీడీవో కె హిమ మహేశ్వరీ, ఎమ్మార్వో డి సుధ మరియు మండల స్థాయిఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు హాజరయ్యారు.

# గురువుల మార్గాన్ని అనుసరిద్దాం

**– పం.విజయసింహచార్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 22 గురువుల మార్గాన్ని అనుసరించడం ద్వారా జన్మసార్ధకత చేసుకోవడానికి అవకాశం వుంటుందని సుధాపండితులు విజయసింహచార్(రాజమండ్రి)అన్నారు.గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్రమధ్వసమాఖ్యమరియు మధ్వసభ కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో వెలంపాలెం గ్రామంలోశ్రీసత్యసంధస్వాముల వారిచే ప్రతిష్ఠించబడినశ్రీదాసాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతధిగా పాల్గొన్న విజయసింహచార్ మాట్లాడుతూఉత్తరాధిమఠాధీసులు శ్రీసత్యాత్మతీర్ద స్వామిజీ ఆదేసానుసారం ప్రతీగ్రామంలోనూ ప్రతీ గృహంలోనూ మధ్వమత ప్రచారం జరగాలన్న కార్యక్రమంలో భాగంగా గురువులను స్మరించుకుంటూ శ్రీసత్యసందుల మహిమలను తెలుసుకోవడం ద్వారా మతానికి మరియు మతానికి వారు చేసిన సేవలు అనిర్వచనీ యమన్నారు.ఈసందర్బంగా పవమానహెూమం మరియు స్వామిజీ ఫోటో ఆవిష్కరణ జరగడంముదావహమన్నారు. మధ్వాచార్యు లు మెదలు శ్రీసత్యప్రమెదతీర్దుల వరకు మధ్వమతప్రచారాని చేసిన కృషిని నిత్యము స్మరించుకోవాలన్నారు.ప్రస్తుత పీఠాధిపతులు శ్రీసత్యాత్మ తీర్దులస్వామిజీ సారధ్యంలో జ్ఞనకార్యక్రమాలు దేశవ్యాప్తంగానిరంతరం జరుగుతున్నాయని అన్నారు. ఆగష్టు 4న రాజమండ్రిలో శ్రీసత్యాధీశతీర్ద స్వామిజీ ఆరాధన జరుగుతుందని ప్రతీఒక్కరూ పాలొని గురువుల అనుగ్రహన్ని పొందాల్సిందిగా కోరారు. మధ్వసభ కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి సంకల్పానుసారం రెండు కమిటీలు కలసి



మధ్వమత ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించడం గొప్పవిషయమనికొనియాడారు.ఇదే విధంగా ప్రతీగ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసారు. పురోహితులు చిల్లరిగె హనుమంతాచార్,యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో పవమానహెూమ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. సమాఖ్య కోశాధికారి రాచూరి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఓరిస్సా నుండి నెల్లురు వరకు 108 ఆంజనేయవిగ్రహలను శ్రీసత్యసంధ స్వామిజీ ప్రతిష్ఠించారని ఆయా ఆలయాలలో పవమాన హెూమాలు మరియు పండితుల ప్రవచనాలు నిర్వహించాలన్నదే తమ కమిటీల ఆశయమని చెప్పారు. ఆయాప్రాంతాల విశేషాలతో పాటు మధ్వమత ప్రచార కార్యక్రమాన్ని జరపాల్సిందిగా కోరారు. అనంతరం



శ్రీవిజయసింహచార్ని, ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు రాచూరి రాఘవేంద్రస్వామినిఘనంగా సత్కరించారు. రాచూరి కళ్యాణ్ దంపతులచే పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సమాఖ్యకార్యదర్శి కందాళ నరసింహరావు, మధ్వసభ కమిటీ కార్యదర్శి కొపల్లె శేషగిరి రావు, డా॥యాతగిరి పరశురామ్, డా॥ సుసర్ల వెంకటరమణ, తాడూరి రంగారావు, సుసర్ల చలపతిరావు, రాచూరి శేషగిరిరావు, రాచూరి వెంకటేశ్వరరావు(సాయి),రామశంకర బదరీ నారాయణ (అంబాజీపేట),దేవరకొండహనుమత్ ప్రసాద్(కడలి), జూలూరు జయరామారావు(చెల్లూరు),సబ్నివిస్ నారాయణ రావు (నర్సరావుపేట),వేముగంటి లక్ష్మినరసింహ (విజయనగరం), కందాళం జయరామారావు, మైలవరపు శ్రీనివాసాచార్యులు (పిఠాపురం), చిల్లరిగె అన్నాజీరావుతోపాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ దేవీ భూదేవీ సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా తిరు కళ్యాణ మహెూత్సవం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి తిరు కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడకు చెందిన జగత్ చక్రవర్తి పెరుమాళ్ళ చార్యులు, శ్రీ వాణి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి స్వామివారికి శ్రవణా నక్షత్రశుభ లగ్నమందు నవ కలశ అభిషేకము, తిరువారాధన, అనంతరం తిరుక్క ల్యాణ మహెూత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీవారికి విశిష్ట సేవలు,తీర్థ ప్రసాద గోష్ఠి, భక్తులకుశ్రీ వారి కల్యాణోత్సవం అక్షతలు పంపిణీ చేశారు. అలానే చక్రవర్తి, శ్రీ వాణి దంపతులు, కుమారులు భువన్ భరద్వాజ కిసన్ భరద్వాజ పేరున భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఆలయానికి కొంత విరాళం అందజేశారు., వేద పండితులు కమలాకర శర్మ వేదమంత్ర చ్ఛ రణ తోపూజలు నిర్వహించగా స్థానిక పురోహితులు రవితేజ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్తలు అడ్డూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో కృష్ణ, రాధా దంపతులు, వంశీ ,బివిఎస్ఎన్ గుప్తా కార్యక్రమాన్ని పర్యవేక్షించి భక్తులకు అసౌకర్యం కలుగకుండా సేవలు అందించారు.

## వరద సహాయక చర్యలకు సర్వం సిద్ధం

**– కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో వరద బాధితులకు మెరుగైన వరద సహాయక చర్యలను అందించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మండలంలోని గంటి పెదపూడి లంక రేవు మీద నుండి పడవపై వెళ్లి లంక గ్రామాల ప్రజలను గోదావరి వరదల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గ్రామంలో త్రాగునీటి సమస్యతో తాము ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ కు స్థానిక ప్రజలు వివరించారు. ముంపు గ్రామాల ప్రజలు ఏ విధమైన ఆందోళన చెందవద్దని ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందిస్తుందని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. లంక గ్రామాలలో ప్రజలకు గోదావరి వరదలకు సంబంధించి ఏ విధమైన సమస్యలు ఉన్న వెంటనే స్థానిక అధికారులు దృష్టికి తీసుకువస్తే వారు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా లంక గ్రామాల వద్ద నిర్వహించిన వైద్య శిబిరాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట కొత్తపేట ఆర్డిఓ ఎన్వివి సత్యనారాయణ, మండల తహసిల్దారు హుస్సేన్, సర్పంచ్ ధంగేటి అన్నవరం, ఎంపిటిసి పల్లి మోషే, తదితరులు ఉన్నారు.

## బోదునూరు ఏడుగురాళ్లపల్లి రహదారి నేర్పించాలి

**– కలెక్టర్‌ను కోరిన ప్రజా ప్రతినిధులు**



**కూనవరం, మేజర్ న్యూస్ :** వరద బాధితులకు రవాణా సౌకర్యం కోసం బోదునూరు ఏడుగురాళ్లపల్లి రహదారి నిర్మించి భద్రాచలం వెళ్లేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కరరావు సోమవారం నాడు కూనవరం సందర్శించిన జిల్లా కలెక్టర్ ని కోరగా కలెక్టర్ అంగీకరించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. కూనవరం సర్పంచ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు హేమంత్ మాట్లాడుతూ ప్రతి నిర్వసితులకు నిత్యవసర సరుకులు తార్పాలెం అందజేయాలని కలెక్టర్కు కోరారు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు నరేంద్ర టిడిపి నాయకులు గడ్డిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు అంగన్వాడి సెంటర్‌లో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జూలై 22వ తేదీ సోమవారం భేటీ పడావో బేటి బచావో కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా సెక్టార్ సూపర్వైజర్ బాల సరస్వతి ఎంపీటీసీ ఆకుల అనంతలక్ష్మి సుబ్బారా యుడులు హాజరై ఆడపిల్లలకు చదువు ఎంత ముఖ్యమో పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల తల్లిదండ్రులకు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లింగ వివక్షత చైల్డ్ మ్యారేజెస్ ఆడపిల్లల అక్రమ రవాణా వంటి విషయాలను తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన ఏఎన్ఎం నీలిమ, స్పందనలు ఈ వర్షాకా లం సమయాల్లో సాధారణంగా వచ్చే డయేరియా గురించి వివరించి చెప్పారు. పిల్లల ఆహార నియమాలు వివరిస్తూ కాచి చల్లార్చిన నీటిని పిల్లలకు పట్టించాలని వేడిగా ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందిం చాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, సుజాత, శ్రీదేవి ఆశ వర్కర్లు అంగన్వాడి హెల్పర్లు కిషోర్ బాలికలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత వారోత్సవాలు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, పెద్దాపురం నియోజవర్గం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల ప్రకారం స్వచ్ఛత వారోత్సవాలు స్వచ్ఛ హుస్సేన్ పురం కార్యక్ర మాన్ని సోమవారం గ్రామంలో నిర్వహించబడినది.ఈ కార్యక్ర మంలో ఇంటింటికి వెళ్లి చెత్తను డ్రైనేజీలో వేయరాదని మీకు ఇచ్చిన డస్ట్ బిన్‌లో వెయ్యాలి అని అలాగే ఇంటి పరిసరాల్లో వాటర్ నిల్వ ఉండకుండా చూడాలని మంచినీటిని కాచి వడబోసి తాగాలని సాధ్యమైనంత వరకు మన తినే ఆహార పదార్థాలు వేడిగా ఉండేలా చూసుకోవాలని ప్రతి ఒక్కరికి ఇంటింటికి వెళ్లి చెప్పడం జరిగినది. అలాగే ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండేలాగా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి సత్య రెడ్డి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన కార్యకర్తలు మరియు వెల్ఫేర్, మహిళా పోలీస్, డిజిటల్ ఆపరేటర్, యానిమేటర్లు, ఆశా టీచర్లు, వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గోదావరి వరద ఉధృతి ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, గోదావరి వరద ఉధృతి దృష్ట్యా ప్రజలందరూ ఆరోగ్య విషయంలో వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటిస్తు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా.కె. వెంకటేశ్వరరావు తెలిపారు.

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు ఎర్రకాలువ, గోదావరి వరద ఉధృతి ప్రభావిత ప్రాంతాలయిన మద్దూరులంక, ఔరంగాబాద్‌లోని నెరినెమ్మ ఘాట్, గోష్పాదక్షేత్రం, ప్రక్కిలంక గ్రామం, అన్నదేవరపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి, తుఫాను దృష్ట్యా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాల్లోని వైద్యులకు, వైద్య సిబ్బందికి తగు సూచనలు అందించారు. ప్రస్తుతం అధిక వర్షాలు పడుతున్ననందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు పరిసరాలు పరిశుభ్రత, వారి ఆరోగ్యం పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడిన ముందుగానే వైద్యులను సంప్రదించి మందులు వాడే విధంగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా లంక గ్రామాల ప్రజల తరలింపు

**– నగరంలో ఏర్పాటు చేసిన రెండు పునరావాస కేంద్రాలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గోదావరీ ప్రాంతంలోని మూడు లంక గ్రామాల్లో ఉన్న కుటుంబాలను ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చైత్ర వర్షిణి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి మత్స్య, అగ్నిమాపక, రెవిన్యూ, మునిసిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో ఐదు లంకా గ్రామాల్లోని కుటుంబాలను తరలింపు ప్రక్రియను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో ఏ.చైత్ర వర్షిణి వివరాలు తెలియ చేస్తూ, గోదావరీ నది తొలి వరద ప్రమాద హెచ్చరికలు నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యల్లో తరలింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ చేసేకంటే ముందుగా ఈ తరలింపును చేపట్టడం జరిగిందన్నారు. ఎటువంటి మానవ, పశువుల ప్రాణ నష్టం నివారణ చర్యల్లో భాగంగా వారికీ అవగాహన కలుగచేసి సురక్షితంగా పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. నగరంలో చందా సత్రం, అల్కాట్ గార్డెన్ మునిసిపల్ కళ్యాణ మండపంలో తగిన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. బ్రిడ్జి లంక, ఎదుర్లమ్మలంక, కేతవారిలంక కు చెందిన సుమారు ఇప్పటి వరకు 180 మందికి పునరావాసం కలించినట్లు, సుమారు 130 కి పైగా బోట్లు ద్వారా తరలించినట్లు పేర్కొన్నారు. చందా సంత్రం లో 120 మందికీ పైగా, మునిసిపల్ కళ్యాణ మండపంలో సుమారు 60 మంది ఉన్నట్లు తెలిపారు. కేతావారి లంక నుంచి ఇంకా కొందరిని తరలిస్తున్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి 8 గంటల తర్వాత రెండవ ప్రమాద హెచ్చరికల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలియ చేశారు. ఆయా పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపు,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ ప్రక్రియని ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఫైర్ ఆఫీసర్ కే. మార్టిన్ లూథర్ కింగ్, అదనపు కమిషనర్ పి ఎమ్ సత్యవాణి , అర్బన్ తహసీల్దార్ రాజశేఖర్, మత్స్య శాఖ , పోలీసు అధికారులు తదితరులు పర్యవేక్షణ చెయ్యడం జరిగింది.

# పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**–గోదావరి పరివాహక ప్రాంతపు ఘాట్లు వద్ద 24/7 పోలీస్ ప్రహర ఉంటుంది.**
**–చందా సత్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్**
**–పునరావాస కేంద్రాల్లో అల్పాహారం, భోజనం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే అధికారులు చర్యలు చేపట్టాలి.**
**–పురుషులకు, స్త్రీలకు విడిగా టాయిలెట్స్ ఏర్పాటు చెయ్యాలి**
**–శానిటేషన్ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి –జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** పై ప్రాంతాలలో భారీ వర్షాలు కారణంగా గోదావరి ఉధృతి అధికంగా ఉన్నందున ధవళేశ్వరం బ్యారేజ్ ఇప్పటికే మొదటి హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, నగర ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఘాట్లు వద్దకు ఎవ్వరూ రావద్దని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పుష్కర్ ఘాట్, చందా సత్రం పునరావాస ప్రాంతాలను కలెక్టర్ ప్రశాంతి.. మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ , ప్రత్యేక అధికారులతో కలసి పర్యటించి గోదావరి వరద ఉధృతి పరిస్థితులను స్వయంగా పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకి, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ గోదావరి నదికి వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున బ్రిడ్జిలంకలో నివసిస్తున్న 175 కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రానికి తరలించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించడంతో వెంటనే అధికారులు వారందరిని పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టారు. రిహాబిలిటేషన్ సెంటరుకు వచ్చే వారందరికీ మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు పక్కాగా ఉండే విధంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను వారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పునరావాసన కేంద్రానికి వచ్చిన ఏ ఒక్కరూ ఇబ్బందులకు గురికాకుండా వారికి వసతి ఏర్పాట్లతో పాటు అల్పాహారం, భోజన సౌకర్యం, వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి వరద ఉధృతి ప్రభావం వలన ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మొదటి హెచ్చరిక జారీ చేయడం జరిగిందన్నారు. రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్కరూ నది ప్రాంతానికి, ఘాట్లు వద్దకు రావద్దని, సెల్ఫీ ఫోటోలను తీయవద్దని ప్రజలకు సూచించారు. గోదావరి నది పరివాహకు ప్రాంతంలోని లోతట్టు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పునరావాస కేంద్రాలకు అధికారుల సూచన మేరకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించి, నిరంతర పర్యవేక్షణ దిశగా ఘాట్లలో పోలీస్ ప్రహార 24/7 విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం చందా సత్రంలోని పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడికి వచ్చిన మహిళలతో మాట్లాడి, పురుషులకు, స్త్రీలకు వేరువేరుగా గదులును ఇచ్చేలా, టాయిలెట్స్ లు ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. రిహాబిలిటీ సెంటరుకు వచ్చినవారికి వసతి తో పాటు అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేడి నీటిని, వేడిగా ఉన్న ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కే.దినేష్ కుమార్ ఆర్డీఓ ఏ.చైత్ర వర్షిణి , మున్సిపల్ అదనపు కమీషనర్ సత్యవాణి, ఇతర అధికారులు,శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలకు నేలకూలిన భారీ వృక్షం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట శివారు గోకవరం రోడ్డులో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అతి పెద్ద వృక్షం నేల కూలింది.దీంతో రాకపోకలు పూర్తిస్థాయిలో స్తంభించడంతో.. పోలీసులు సహాయం చర్యలు చేపట్టారు. జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ దారి మళ్ళించారు. అయితే రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించేందుకు తీవ్ర స్థాయిలో శ్రమించారు. పోలీసులు ఫైర్ పంచాయితీ స్థానికుల సహకారంతో సీఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెండు జెసిబిలు, కటింగ్ మిషన్లతో చెట్టు కొమ్మలు మొదలు,మోడు భాగాలను తొలగించారు. గత ప్రభుత్వం ఐదేళ్లుగా కనీస రోడ్డు మరమసులు చేపట్టకపోవడంతో అదేవిధంగా పోలవరం కాల వంతెనపై పెద్ద పెద్ద రంధ్రాలు పడి మీరు నిలిచిపోయింది. దీంతో సీఐ తన సిబ్బందితో ఆ యొక్క రంధ్రాలను తాత్కాలిక మారమ్మతులు చేపట్టారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో బ్రిడ్జిపై మరమ్మతులు చేపడతానని తెలిపారు. అదేవిధంగా కాకినాడ రోడ్ లోని సీతా నగరం వద్ద ప్రమాద సూచిక బోర్డును చెట్టు పోదలు కమ్మేయడంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి ఆదేశాల ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మేరకు జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించడం జరిగిందన్నారు.

# వాగుల వద్ద పోలీస్ పికెట్‌లు

**– ప్లాస్టిక్ డ్రమ్ములపై హెచ్చరిక స్టిక్కర్లు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వాగులు వద్ద పోలీస్ పికెట్ లు ప్లాస్టిక్ డ్రమ్ములు పై హెచ్చరిక స్టిక్కర్లు రాజవొమ్మంగి పోలీసులుఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని శాంతినగర్, ఎర్రం పాడు, లాగరాయి, నెల్లి మెట్ల కాజువేలు వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకయ్య తెలిపారు. మండల పరిధిలో వాగులు పొంగి పొర్లడం తోసీఐ ఆధ్వర్యంలో వాగులు వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి, వాగులు దాటకుండా డ్రమ్స్ఏర్పాటు చేసి, హెచ్చరిక స్టిక్కర్లు అతికించటం జరిగింద న్నారు. ప్రజలు పొంగి ప్రవహిస్తున్న వాగులు మీద కాలి నడక వెళ్ళటం,వాహనాల పై వెళ్ళటం సరి కాదని ప్రజలందరూ అప్రమ త్తమై సురక్షతమైన ప్రాంతాల్లో ఉండాలని సీఐ సన్యాసినాయుడు కోరారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మండల పరిధిలో ఎక్కడైనా రహదారులపై అడ్డంగా చెట్లు పడిన, వాగులు తెగిన పోలీసులకు తెలపాలన్నారు. సీఐ సన్యాసినాయుడు, ఎస్సై వెంకయ్య, స్థానిక సిబ్బంది ఉన్నారు.

## ఆరోగ్య విషయంలో వైద్యుల సలహాలు పాటించాలి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, గోదావరి వరద ఉధృతి దృష్ట్యా ప్రజలందరూ ఆరోగ్య విషయంలో వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డా.కె. వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు ఎర్రకాలువ, గోదావరి వరద ఉధృతి ప్రభావిత ప్రాంతాలయిన మద్దూరులంక, ఔరంగాబాద్, ఎర్రినమ్మ ఘాట్, గోష్పాదక్షేత్రం, ప్రక్కిలంక, అన్నదేవరపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి, తుఫాను దృష్ట్యా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాల్లోని వైద్యులకు, వైద్య సిబ్బందికి తగు సూచనలు అందించారు. ప్రస్తుతం అధిక వర్షాలు పడుతున్ననందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు పరిసరాలు పరిశుభ్రత, వారి ఆరోగ్యం పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడిన ముందుగానే వైద్యులను సంప్రదించి మందులు వాడే విధంగా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం, 23 జూలై 2024



## జవహర్ నవోదయలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయలో సోమవారం విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య ఆధ్వర్యంలో శిక్షా సప్తాహ్ (విద్యా వారం) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ భారత ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఈ ఉత్సవాలు ఈ నెల 22 నుంచి 28 వరకు వారం రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి రోజు టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్ డే, టీచర్లందరూ భోధనొపకర ప్రదర్శన జరిగింది. 2వ రోజు ఫన్ డే, రీడింగ్, లిజనింగ్, స్పీకింగ్, రైటింగ్ స్కిల్స్‌పై అవగాహన, గేమ్స్ కమ్యూనికేషన్స్, డిజిటల్ ఇన్‌ఫర్‌మేషన్ వంటి కార్యక్రమాలు 7 రోజులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ ఎస్.సత్యనారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు సుధీర్ కుమార్, మ్యాథ్స్ డి.చక్రవర్తి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఆల్‌బర్ట్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ డిప్యూటి తహశీల్దార్ ఎం.వి.భానుకుమార్ తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులకు పంపించడం జరిగినట్లు డిప్యూటి తహశీల్దార్ తెలిపారు. వీటిలో డ్రైనేజ్ క్లీనింగ్, ఫించను, జనన నమోదు, కాలనీ కమ్యూనిటి హాల్ నిమిత్తం, ఏలేశ్వరం మండలం నుండి వైఆర్‌సి నిమిత్తం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిసిడబ్లూఓ ఎన్.రాజేశ్వరి, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివైఇఓ కార్యాలయ సిబ్బంది రాంబాబు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది జగన్నాధరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరీ నదికి వరద ప్రవాహం మొదటి హెచ్చరిక

- రాత్రికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం
- పునరావాస, ముంపు ప్రాంతాల్లో తరలింపు కై సన్నద్ధంగా ఉండాలి
- పునరావాస కేంద్రాల్లో వేడి త్రాగునీరు, వేడిగా ఉన్న ఆహారం అందచెయ్యాలి
- వరద ప్రభావ ప్రాంతాల్లో హెచ్చరికలు చేసి ప్రజలను అప్రమత్తం చెయ్యాలి
- వరద ప్రవాహాన్ని చూసేందుకు ఎవ్వరూ రావద్దు, అటువంటి వారిపై కేసులు నమోదు హెచ్చరికలు జారీ చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వరద సహాయక పనులను కమ్యూనిటీ ప్రాతిపదికన చేపట్టాలని, పునరావాస కేంద్రాల్లో ఉండే వారికీ తాగేందుకు వేడి నీళ్లు, వేడిగా ఉండే ఆహారం సరఫరా చెయ్యాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా, డివిజన్, మండల అధికారులతో, ప్రత్యేక అధికారులతో కలెక్టరు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, వరద ప్రభావం వలన జరిగిన వ్యవసాయ అనుబంధ నష్టాలతో పాటు మౌలిక సదుపాయాల నష్టాలను అంచనా వేసి సంబంధిత శాఖాధిపతులు సమర్పించాలన్నారు. విపత్తుల నివారణా నేపధ్యంలో తాత్కాలిక, దీర్ఘకాలిక పనులను గుర్తించి, నివేదిక అందజేయాలన్నారు. టీ ఆర్ 27 కింద తాత్కాలిక పనులు కలెక్టర్ అధ్వర్యంలో ప్రతిపాదించి చేపట్టడం జరుగుతుందని, దీర్ఘ కాలిక ప్రయోజనం ఉన్న వాటినీ రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థకి ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని ప్రశాంతి తెలిపారు. ఆయా పనులను అందుకు అనుగుణంగా చేపట్టాల్సి ఉందన్నారు. కొవ్వూరు డివిజన్ లో ఎర్ర కాలువ, కొవ్వాడ కాలువ కింద ఉన్న ముంపు గ్రామాల్లో ఏవిధంగా పునరావాస, తదితర పనులు చేపట్టామో, అదే విధంగా గోదావరీ నదికి తొలి ప్రమాద హెచ్చరిక మేరకు ఆమేరకు కొవ్వూరు, రాజమండ్రీ డివిజన్ ముంపు గ్రామాలను గుర్తించి అక్కడ నుంచి తరలింపు చర్యలకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహరం, త్రాగునీరు, మెడికల్ క్యాంపు, 24 / 7 శానిటేషన్ ఉండాలని, ప్రభావిత ప్రాంతాలకి మిగిలిన పంచాయతి కార్యదర్శులను, సానిటేషన్ సిబ్బందిని డిప్యూటేషన్ చేయాలన్నారు. పంచాయతీ అధికారులు ఆమేరకు ఉత్తర్వులు జారీ చేసి సమన్వయం చేసుకోవాలని ప్రశాంతి తెలియ చేసారు. సోషల్ మీడియాలో వరద లో మిస్సింగ్ అయినట్లు పోస్టులు వస్తున్నట్లు, వాటి విషయంలో అప్రమత్తంగా ఉండి అటువంటి ఘటనలు జరగకుండా నిరోధించాల్సీ ఉందన్నారు. వరద ప్రాంతాలలో ఎవ్వరూ రాకుండా నియంత్రణా చేపట్టి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుయ్, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చేపట్టడం జరగాలని తెలిపారు. ముంపుప్రాంతాలన్నీ ముందుగా సందర్శించి అక్కడ చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులను పునరావాస కేంద్రం కు తరలింపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పునరావాస కేంద్రాల్లో విద్యుత్తు సరఫరా, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంపు , శానిటేషన్ నిర్వహణా పై తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి అవసరాలను అనుగుణంగా నీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టారు. నియోజవర్గ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో ప్రధాన కార్య స్థానంలో అందుబాటులో ఉండి వారి శాఖలు సంబంధించిన పనులను అక్కడ నుండే సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. వరద ప్రభావం వల్ల త్రాగునీరు సరఫరాలలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల తో సిద్దంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులతో, పునరావాస, ప్రాధాన్యత, కోర్ శాఖల జిల్లా అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి సమన్వయం చేసుకుంటూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు. వరద ప్రభావం వల్ల త్రాగునీరు సరఫరాలలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలన్నారు.

## స్పాన్సర్‌షిప్ పథకానికి 417 మంది ఎంపిక



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సోమవారం కలెక్టరేట్‌లో స్పాన్సర్‌షిప్, ఫోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లాలో అనాధ, పాక్షిక అనాధ, హెచ్ఐవి ప్రభావిత, కోవిడ్ సెమి ఆర్ఫాన్స్ బాలబాలికలను 417మందిని గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీరందరిని తాత్కాలిక ప్రాతిపదికన స్పాన్సర్‌షిప్ పథకానికి ఎంపిక చెయ్యడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అనాధ, పాక్షిక అనాధ, హెచ్ఐవి ప్రభావిత, కోవిడ్ సెమి ఆర్ఫాన్స్ బాలబాలికలు ఇంటి వాతావరణంలో చక్కగా చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, బాలల సంక్షేమ సమితి సభ్యురాలు జె.సంతోషి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీ.హెచ్.వెంకట్రావు, ఉమా మనోవికాశ కేంద్రం ప్రతినిధి ఎస్.పీ రెడ్డి, పీఓఎన్ఐసీ జె.విజయ, పీఓఐసీ కె.శ్రీనివాస్, శిశుగృహ మానేజర్ నూకరత్నం, లీగల్ ఆఫీసర్ ఎం.సుధాకర్ ఇతర అధికారులు తదితరుల పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి కళ్యాణ వెంకటేశ్వర స్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం శ్రవణా నక్షత్ర సం దర్భాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అలానే సోమవారం కావడం వల్ల వాయు లింగానికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. స్థానిక పురోహితులు రవితేజ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించిభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గుండేపల్లిలో పునరావాస కేంద్రం పరిశీలన

- ఎర్రకాలువ వరద వల్ల జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- రైతులతో కలెక్టర్ ప్రశాంతి ముఖాముఖి



**నల్లజర్ల, మేజర్ న్యూస్ :** ఎర్ర కాలువ వరద ఉధృతి వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిలించడం జరిగిందని, ప్రభుత్వ పరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నల్లజర్ల మండలం గుండేపల్లి గ్రామాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి రైతులతో ముఖాముఖి సంబంధించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితిని నల్లజర్ల మండల వరదల ప్రత్యేక అధికారి /ఎస్ డి సి ఎమ్. మాధురీ, మండల ప్రత్యేక అధికారి/జిల్లా మత్స్య అధికారి వి. కృష్ణా రావు, తహసీల్దార్ పి. క్రిష్ణా రావు, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు వివరించడం జరిగింది. గండేపల్లి గ్రామంలో 20ఎకరాల పంట వరద నీటిలో కొట్టుకొని పోవడం తో రైతుతో కలెక్టర్ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, మండలంలో 543 హెక్టార్ల ప్యాడి, 2.6 హెక్టార్ల హార్టికల్చర్ దెబ్బతున్నట్లు ప్రాధమిక అంచనాకు రావడం జరిగిందన్నారు. వరద ప్రవాహం వల్ల ఏడు విద్యుత్తు స్థంబాలు దెబ్బతిన్నాయని, యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు పునరుద్దరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి తగ్గుతున్నందున పునరావాస కేంద్రంలో ఉన్న వారు తిరిగి ఇళ్లకు వెళ్ళడం జరుగుతోందని అధికారులు తెలియ చేశారు.

## పెరవలి మండలంలో నీట మునిగిన చేలను పరిశీలించిన మంత్రి దుర్గేష్



- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- గోదావరి వరద ఉధృతిపై ఆరా తీసిన మంత్రి

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామ పరిధిలో ప్రస్తుత అధిక వర్షాలు కారణంగా నీట మునిగిన పంటచేలను జూలై 22వ తేదీ సోమవారం రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఆదివారం ఢిల్లీలో దేశస్థాయిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ సోమవారం ఉదయం ఢిల్లీ నుండి రాజమండ్రి వచ్చి నేరుగా పంట ముంపుకు గురైన పెరవలి మండలంలో నీటి మునిగిన పంటచేలను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వరి పంటచేలు మునిగి బాధతో ఉన్న రైతులను ఓదార్చారు. పెరవలి మండల వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి నది వరద ఉధృతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగంతో పాటు మండల యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ముంపు గ్రామాల్లో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు చేయాలని పశుగ్రాసం అందేలా చూడాలన్నారు. అవసరమైతే ముంపు ప్రాంతాల్లో వారిని పునరావాస సురక్షిత ప్రాంతాలకుతరలించేందుకు పడవలను అందుబాటులో ఉంచాలి అన్నారు. కాలువలలో ఎక్కడ నీరు నిలవకుండా చూడాలన్నారు. ప్రతి గంట గంటకు వివరాలు మరియు తీసుకుంటున్న చర్యలు పై అధికారులు తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, తాసిల్దార్ డి సుధ, ఎంపీడీవో కేహిమామహేశ్వరి, ఇతర అధికారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, కానూరు గ్రామ సర్పంచ్ భావనమధు పూర్ణచందు,వాకలపూడి వీర్రాజు, ముల్లపూడి రాజేంద్రప్రసాద్, కోలా సీతయ్య నాయుడు, బూరుగుపల్లి రాజు, కొమ్మిశెట్టి కృష్ణారావు, తోపాటు పెరవలి మండలానికి చెందిన తెదేపా, జనసేన,బిజెపి, పార్టీలనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ ఏటిగట్లు పటిష్టతకు ఆధునీకరణ అంశంపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది

- వరద ఉధృతి కారణంగా రైతు నష్టపోయిన ప్రతి ఎకరాకు ఇన్పుట్ సబ్సిడీ అందించే చర్యలు చేపడతాం
- మోకాలు లోతు వరదనీటిలో వీధుల్లో వెంబడి నడిచి పునరావాస కేంద్రాల్లో ఉన్న నిర్వాసితులను పరామర్శించి వారికి అందుతున్న, ఆహారం, వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్న మంత్రి
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ఎర్ర కాలవ వరద ఉధృతి వలన పంట పొలాలు నష్టపోవడమే కాకుండా గ్రామాల్లోనికి నీరు చేరి ఇల్లు కూడా దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎర్రకాలువ వరద నియంత్రణకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గంలో తాళ్లపాలెం, కాల్దారి, సూర్యారావు పాలెం, కానూరు గ్రామాల్లోని వరద ముంపు ప్రాంతంలను స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తాళ్లపాలెం, కాల్దారి, సూర్యారావుపాలెం, కానూరు వరద ముంపు ప్రాంతంలోని గ్రామాల్లో పర్యటించి స్వయంగా గ్రామాల్లోని వీధులు జలమయం కావడంతో మోకాలు లోతువున్న ఆ నీటిలోనే ఇంటింటికి తిరిగి ప్రజలను పరామర్శించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యులు వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎర్రకాలువ వరద ఉధృతి వలన వేలాది ఎకరాల పంట నష్టం తో పాటు గ్రామాల్లో నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఎర్ర కాలువ వరద నియంత్రణకు శాశ్వత పరిష్కారం దిశగా ఏటి గట్టు పటిష్టత చేసే విధంగా ఆధునీకరణ పనులను ప్రభుత్వం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత గత ప్రభుత్వం గడచిన ఐదేళ్లలో ఎర్ర కాలువ వరద నియంత్రణ పటిష్టతకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. భవిష్యత్తులో ఎర్రకాలు వరద ముంపు నివారిణే లక్ష్యంగా బలహీనమైన ఏటిగట్లను పటిష్టత పరిచే విధంగా కార్యాచరణతో ఆధునికరణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఎర్ర కాలువ ఆధునికరణపై ఉదయం అసెంబ్లీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రస్తుతం చేపట్టవలసినఅంశం, స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికతో ఎర్రకాల్వ ఆధునికరణ పనులను చేపట్టే విధంగా కార్యాచరణరూపొందిస్తామన్నారు. ముఖ్యంగా వరద తీవ్రత తగ్గిన వెంటనే రైతుల నష్టాన్ని, గ్రామాల్లో నీట మునిగిన ఇల్లు పరిస్థితులను ఎన్యుమరేట్ చేసి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు వరద తీవ్రతను దృష్టిలో పెట్టుకొని లోతట్టు గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వసతితో పాటు భోజన సౌకర్యం అందించడం హర్షనీయమన్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రు. 20 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని, సీడ్ సబ్సిడీ వలన ఎకరాకు 1000 రూపాయలు మాత్రమే వస్తుందని, నష్టపోయిన ప్రతి ఎకరాకు రైతుకు ఇన్పుట్ సబ్సిడీ రు. 6 వేల రూపాయలు అందించే విధంగా ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, సీఎం..
సానుకూలంగా స్పందించారని మంత్రి కుందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పేరుకు మాత్రమే రెండు పంటలు అని, ఇటువంటి ప్రకృతి విపత్తులు వలన ఒక పంట మాత్రమే రైతు చేతికి అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో ముంపు నివారణకు సమగ్ర ప్రణాళికతో కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. సింగవరం తిమ్మరాజుపాలెం, తాళ్లపాలెం, రావిమెట్ల, కంసాలిపాలెం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో 957 మందికి సౌకర్యాలను అధికారులు కల్పించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆర్వి రమణ నాయక్, మండల ప్రత్యేక అధికారి ఏ.దుర్గేష్, తాహసిల్దార్ వి.నాగభూషణం, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో స్వచ్ఛ వారోత్సవాలు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్‌లో భాగంగా వారోత్సవాలను ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రత్యేక అధికారి కే.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక బాలాజీతో సెంటర్ నుంచి స్వచ్ఛభారత్ వారోత్సవాల రాలిని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులకు స్వచ్ఛభారత్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భ ంగా ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతినెల నాలుగో సోమవారం స్వచ్ఛ్ భారత్ వారోత్సవాలు నిర్వహించాలనే జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు స్వచ్ఛ వారోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు పరిసరాలు పరిశుభ్రత చెత్త నిర్వహణ వంటి కార్యక్రమాలపై నగర ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని తమ సూచనలను పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ శివప్రసాద్ మేనేజర్ శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు అవసరాల కిషోర్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్.రాజు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిఠాపురం జనసేన నాయకులు బి.ఎన్.రాజ అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రెండో విడత ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మరియు ఇతర జిల్లా ఉన్నతాధికారులు ప్రజా అర్జీలను స్వీకరించారు. అర్వతంలో ప్రతి అర్జీని పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ శాన్ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు, వీరమహిళలు అభిమానులు పాల్గొన్నారు.

## బోధనలో సృజనాత్మకతకు బోధన ఉపకరణాలు దోహదపడతాయి

- ఎంయిఓ 1 & 2



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు తమ బోధనలో సృజనాత్మకత జోడించి విద్యార్థులను ఆకర్షింప చేయడం ద్వారా నేర్చుకున్న అంశాల పై పట్టు ఏర్పడుతుందని మండల విద్యా శాఖ అధికారి 1 వై.శివ రామ కృష్ణయ్య,ఎం యి ఓ 2 పి పుల్లయ్యల పేర్కొన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమం మొదటి రోజు టి ఎల్ ఎం ప్రదర్శన ను ఎం యి ఓ లు సోమవారం మధ్యాహ్నం స్థానిక పి ఎం శ్రీ బచ్చుఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ,విద్యార్ధులు తయారు చేసిన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శన ఆకట్టు కొంది. ప్రధానో పాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన టి.ఎల్ ఎం ప్రదర్శనలో విద్యార్దులు తమ ప్రతిభ చూపించారు. దీనిలో పజిల్స్,వర్కింగ్ మోడల్స్, త్రిడి నమూనాలు అలరించాయి. చాందినీ అనే విద్యార్థిని ప్రతిభను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో టీచర్లు జి గోవిందు,కే అరుణ,కే వి వి సత్యనారాయణ, ఏ ఎల్ వి కుమారి,కే శ్రీనివాస్, ఏ.శ్రీవల్లి, పి బ్రహ్మానందం , సి హెచ్ భద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో స్వచ్ఛత వారోత్సవాలుపై ర్యాలీ




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛత వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొని ఈ ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచినీటిని కాచి వడపోసి త్రాగాలని, సాధ్యమైనంత వరకు తినే ఆహార పదార్ధాలు వేడిగా ఉండేలా చూసుకోవాలని వారు తెలిపారు. కమీషనర్ కె.వి.పద్మావతి తెలుపుతూ ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, చెత్తను డ్రైనేజిలలో వేయరాదని, ప్రజలకు ఇచ్చిన డస్ట్‌బిన్‌లలో తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా వేసి, మున్సిపల్ ట్రాక్టర్ వచ్చినపుడు సిబ్బందికి అందజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, టిడిపి పట్టణ కార్యదర్శి తూతిక రాజు, పలువురు టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, జె.ఎన్.ఎం. హైస్కూల్ హెచ్‌ఎం శ్రీదేవి, మెప్మా సిబ్బంది, శానిటరీ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా జెఎన్‌ఎం హైస్కూల్ నందు విద్యార్థులకు స్వచ్ఛ వారోత్సవాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో సోమవారం ఉదయం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 39.2 మి.మీ., తుని 33.0 మి.మీ., రౌతులపూడి 29.6 మి.మీ., శంఖవరం 28.6 మి.మీ., ఏలేశ్వరం 34.0 మి.మీ., జగ్గంపేట 35.4మి.మీ., కిర్లంపూడి 22.6 మి.మీ., ప్రత్తిపాడు 24.8 మి.మీ., తొండంగి 17.4 మి.మీ., పెద్దాపురం 28.2 మి.మీ., గండేపల్లి 35.8 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ఉదయం 7 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరికను జల వనరుల శాఖ అధికారులు జారీ చేశారు. సోమవారం ఉదయం బ్యారేజీ వద్ద 11.75 అడుగులకు చేరిన నీటిమట్టం. బ్యారేజ్ నుండి 10.12 లక్షల క్యూసెక్కుల నీరు సముద్ర జలాలలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి వరద మరింత పెరగనున్నట్లు గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ కాశీ విశ్వనాథం వెల్లడి.

## ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో అవగాహనా సదస్సు



**గండేపల్లి,మేజర్‌న్యూస్:** ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్, సూరంపాలెంలో చదువుతున్న బిజినెస్ స్కూల్ విద్యార్థులకు ఎక్సెల్ స్కిల్స్ ఫర్ డేటా అనలిటిక్స్ అనే అంశంపై అవగాహనా సదస్సు /వారాంతపు సదస్సును ది .జులై 22 వ తేదీన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ డా.సుగుణ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అవగాహన చర్చలో ముఖ్య వక్తగా సుభాష్ తేజ్ ప్రత్యేక విభాగాధిపతి, హైదరాబాద్ వారి సారథ్యంలో డేటా ఎనాలిసిస్, డేటా లోడింగ్ మరియు డేటా విజ్వలిజషన్ వంటి అంశములు చర్చించి వాటిపై అవగాహనా సదస్సు జులై 27 వ తేదీ వరకు జరుగుచున్నాయని ప్రిన్సిపాల్ డా .సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్ విభాగాధిపతి- గోవర్ధన్ రెడ్డి , చార్టర్ కౌన్సిలర్ నవీన్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.